UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: 27677242; Fax No: 27650366;email: aputf2000@yahoo.com

ప్రచురణార్థం

తేది: 16.06.2012

# ఉపాధ్యాయుల బదిలీల జిఓ 38 విడుదల

ప్రభుత్వ, పంచాయితీరాజ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బదిలీల నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి రాజేశ్వర్ తివారీ జిఓ నం. 38 ద్వారా శనివారం సాయంత్రం విడుదల చేశారు.

- ఈ నిబంధనలను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల బదిలీ నిబంధనలు 2012 అని పిలుస్తారు. ఈ నిబంధనలు తక్షణమే అమలులోని వస్తాయి. ఈ నిబంధనల ప్రకారం .....
- ఒక పాఠశాలలో 2 సం॥లు సర్వీస్ నిండిన వారు బదిలీకి దరఖాస్తు చేసుకోవచ్చు.
- జులై 1వ తేదీ నాటికి ఒక పాఠశాలలో 8 సం॥లు సర్వీస్ నిండిన వారిని తప్పనిసరిగా బదిలీ చేస్తారు.
- రిటైర్మెంటుకు రెండు సంవత్సరాలలోపు సర్వీసు ఉన్న వారిని 8 సం॥లు నిండినప్పటికీ వారి అంగీకారం లేకుండా బదిలీ చేయరు.
- బాలికల ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న 50 ఏళ్ళలోపు వయసు కలిగిన పురుష ఉపాధ్యాయులను తప్పనిసరిగా బదిలీ చేస్తారు.
- ఎస్ఎస్సి పరీక్షలలో 10 శాతంలోపు ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను 4వ కేటగిరి పాఠశాలలకు బదిలీ చేస్తారు.
- బాలికల పాఠశాలల్లో బదిలీకి మహిళా ఉపాధ్యాయులకే ప్రాధాన్యమిస్తారు. మహిళలు లభించని పక్షంలో 50 సం॥ల వయస్సు దాటిన పురుష ఉపాధ్యాయులను బదిలీకి అనుమతిస్తారు.

**ఎన్టైటిల్మెంట్ పాయింట్స్:**

- 20%పై బడిన హెచ్ఆర్ఏ ఉన్న 1వ కేటగిరీ ప్రాంతాలకు సంవత్సరానికి 1 పాయింటు
- 14.5% హెచ్ఆర్ఏ కలిగిన 2వ కేటగిరీ పాఠశాలలకు సంవత్సరానికి 2 పాయింట్లు
- 12% హెచ్ఆర్ఏ కలిగి, బస్సు సౌకర్యం ఉన్న 3వ కేటగిరీ పాఠశాలలకు సంవత్సరానికి 3 పాయింట్లు
- 12% హెచ్ఆర్ఏ కలిగి ఏ విధమైన రోడ్డు సౌకర్యం లేనటువంటి 4వ కేటగిరీ ప్రాంతాలకు 5 పాయింట్లు కేటాయించారు.
- 2011 జూన్లో 4వ కేటగిరీగా గుర్తించిన పాఠశాలల ఉపాధ్యాయులకు ఆ ప్రాతిపదికనే పాయింట్లు కెటాయిస్తారు. ఇకనుండి పంచాయితీరాజ్ డిపార్ట్మెంట్ నుండి సమాచారం తీసుకొని జిల్లా కలెక్టరు 4వ కేటగిరీ పాఠశాలలను ప్రకటిస్తారు.
- ప్రతి 5 సంవత్సరాల సర్వీసుకు ఒక పాయింట్ చొప్పున ఉపాధ్యాయుల మొత్తం సర్వీసుకు పాయింట్లు కేటాయిస్తారు.

**అదనపు పాయింట్లు:**

- గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులకు 10 అదనపు పాయింట్లు.
- 2 సం॥లోపు రిటైరెయ్యే టీచర్లకు 10, అవివాహిత మహిళా టీచర్లకు 10 అదనపు పాయింట్లు కేటాయిస్తారు.
- భార్య / భర్త ప్రభుత్వ ఉద్యోగులైతే 10 అదనపు పాయింట్లు కేటాయిస్తారు. అయితే ఈ సదుపాయం 8 ఏళ్ళలో ఒక్కసారి ఎవరో ఒక్కరు మాత్రమే వినియోగించుకోవడానికి అనుమతిస్తారు.
- ఇరువురు ఉపాధ్యాయులకు సమానమైన పాయింట్లు వచ్చిన సందర్భంలో ఆ కేడర్లోని సర్వీసు సీనియార్టీకి ప్రాధాన్యత ఇస్తారు.
- సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాలు, క్రీడలలో ప్రతిభ ప్రాతిపదికగా పాయింట్లు కేటాయిస్తారు.

  జిల్లా స్థాయికి 5గురికి మించి విద్యార్థులను పంపితే – 2 పాయింట్లు

  రాష్ట్ర స్థాయికి ముగ్గిరికి మించి పంపితే – 2 పాయింట్లు

  జాతీయ స్థాయికి ఇరువురికి తగ్గకుండా పంపితే – 2 పాయింట్లు

  జిల్లా స్థాయిలో 2, రాష్ట్ర జాతీయ స్థాయిలో కనీసం ఒక్కరు విద్యార్థులు అవార్డులు సాధిస్తే సంబంధిత ఉపాధ్యాయులకు – 3 పాయింట్ల చొప్పున అదనంగా కేటాయిస్తారు.

  ఎస్ఎస్సి పరీక్షలలో ఒక పాఠశాలలో 91 నుండి 100% విద్యార్థులు 10 జిపిఏ సాధించిన యెడల 10 పాయింట్లు

  71-90% నుండి 10 జిపిఏ సాధిస్తే 8 పాయింట్లు

  61-60% మంది 10 జిపిఏ సాధిస్తే 6 పాయింట్లు

  50-60% మంది 10 పిజిఏ సాధిస్తే 4 పాయింట్లు చొప్పున పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ కేటాయిస్తారు. అయితే ఆయా ఉపాధ్యాయులు 80% హాజరు కలిగి వారి సిలబస్ను సకాలంలో పూర్తిచేసినప్పుడే పై పాయింట్లకు అర్హులు.
- క్రమశిక్షణా చర్యలకు గురియైన ఉపాధ్యాయులకు 4 సం॥ల వరకు ఏ విధమైన ఎన్టైటిల్మెంట్ పాయింట్స్ అనుమతించరు.

**ప్రాధాన్యతా కేటగిరీలు :**

- a) 70% వైకల్యం పైబడిన వారు. b) వితంతువులు, c) చట్టబద్ధంగా విడిపోయిన మహిళలు, d) కేన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరో సర్జరీ, బోన్ టిబి, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘ రోగాలు బాధితులు, e) మానసిక వైకల్యం కలిగిన పిల్లల తల్లిదండ్రులు, f) జువెనైల్ డయాబిటిక్ పిల్లల తల్లిదండ్రులు అనే ప్రాధాన్యతా క్రమంలో బదిలీలు నిర్వహిస్తారు.

ఈ ప్రాధాన్యతలు 8 ఏళ్ళలో ఒక్కసారి మాత్రమే వినియోగించుకోవాలి.

- ఎన్‌సిసి అధికారులను ఎన్‌సిసి పాఠశాలలకు మాత్రమే బదిలీ చేయాలి. సదరు ఉపాధ్యాయుని అంగీకారం లేకుండా ఇతర పాఠశాలలకు బదిలీ చేయకూడదు.

**ఖాళీల ప్రకటన**

- జులై 1వ తేదీ నాటికి ఉన్న ఖాళీలు, 8 సం॥లు నిండిన ఉపాధ్యాయుల ఖాళీలు, బదిలీల సందర్భంలో వచ్చే ఖాళీలను ఖాళీలుగా ప్రకటించాలి. సెలవులో ఉన్న టీచర్ల పోస్టులను ఖాళీలుగా చూపకూడదు.
- జిల్లాలోగల ఎస్‌జిటి ఖాళీలను అన్ని మండలాలకు సమానంగా విస్తరించే విధంగా కొన్ని ఖాళీలను బ్లాక్ చేస్తారు. అయితే ఉపాధ్యాయులు లేని పాఠశాలలు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, 4వ కేటగిరీలోని ఖాళీలను బ్లాక్ చేయకూడదు.

**ప్రకటనలు :**

- ఖాళీల జాబితాను, పాఠశాలల కేటగిరీని, బదిలీకి దరఖాస్తు చేసుకున్న వారి ఎన్‌టైటిల్‌మెంట్ జాబితాలను వెబ్‌సైట్లలో పొందుపరుస్తారు.
- బదిలీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రింట్ అవుట్ తీసి సంబంధిత ఎంఇఓ / హెచ్‌ఎం / డివైఇఓ ద్వారా డిఇఓ కార్యాలయానికి పంపుకోవాలి.
- తప్పనిసరిగా బదిలీ కావలసిన ఉపాధ్యాయుల దరఖాస్తు చేసుకోకపోయినా లేదా కౌన్సిలింగ్‌కు హాజరు కానియెడల కౌన్సిలింగ్ అనంతరం మిగిలిన ఖాళీలలోకి బదిలీ చేస్తారు.

**అభ్యంతరాలు ....**

- బదిలీల పాయింట్లు, సీనియార్టీ జాబితాలపై అభ్యంతరాలను సంబంధిత డిఇఓ లేదా ఆర్‌జెడిలకు సాక్ష్యాధారాలతో పిర్యాదు చేయాలి. వారు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి.

**కౌన్సిలింగ్ కమిటీలు**

- ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల బదిలీలకు విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారి, సంబంధిత ఆర్‌జెడి, డిఇఓలు సభ్యులుగా వుంటారు.
- జెడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎంల బదిలీలకు కలెక్టరు, చైర్మన్‌గా, జెసి, ఆర్‌జెడి, జెడ్‌పి సిఇఓలు సభ్యులుగా వుంటారు.
- ఉపాధ్యాయుల బదిలీలకు కలెక్టరు చైర్మన్‌గా, జాయింట్ కలెక్టరు, సిఇఓ, డిఇఓలు సభ్యులుగా ఉంటారు. డిఇఓ బదిలీ ఉత్తర్వులు జారీ చేస్తారు.
- ఒకే కేటగిరీకి చెందిన బదిలీ ఉత్తర్వులన్నీ సామూహికంగానే ఇవ్వాలి. విడివిడిగా ఇవ్వకూడదు.
- ఒకసారి ఆమోదం పొంది విడుదలైన బదిలీని ఎట్టి పరిస్థితుల్లోనూ సవరించటానికి వీలులేదు.
- అన్ని బదిలీలను వెబ్‌సైట్లో ప్రకటించాలి.
- బదిలీ అయిన వారందరూ కౌన్సిలింగ్ అయిన మరుసటి రోజే కొత్త పాఠశాలలో చేరాలి.

**అప్పీల్ :** బదిలీలపై ఏవైనా అభ్యంతరాలుంటే అప్పీలును సంబంధిత ఆర్‌జెడి / డిఎస్‌ఇలకు 10 రోజులలోగా సమర్పించాలి. వారు నెల రోజులలోగా పరిష్కరించాలి.

- తప్పుడు సమాచారంతో బదిలీ కోరుకున్న వారిపై క్రమశిక్షణా చర్యలు, చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.
- బదిలీలలో జరిగే అవకతవకలకు సంబంధిత డిఇఓలు / రీజినల్ జాయింట్ డైరెక్టర్లు బాధ్యత వహించాల్సి వుంటుంది.

## ఈ మాత్రానికే ఇంత జాప్యమేల? - యుటియఫ్

ఎట్టకేలకు బదిలీ ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.నారాయణ, ఐ.వెంకటేశ్వరరావు హర్షం ప్రకటించారు. గత రెండుమూడు రోజులుగా విద్యామంత్రితో జరిగిన చర్చలలో అంగీకరించిన పలు అంశాలు ఈ నిబంధనలలో చోటు చేసుకోకపోవటం విచారకరం అన్నారు. పెర్‌ఫార్మెన్స్ అధారిత ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్‌ను తొలగించాలని యుటియఫ్ ప్రాతినిధ్యం చేసినప్పటికీ తొలగించకపోగా, ఎస్‌ఎస్‌సి ఫలితాల ఆధారంగా పనిష్మెంట్ బదిలీలు చేయాలని నిర్ణయించటాన్ని యుటియఫ్ తీవ్రంగా ఖండిస్తున్నది. బదిలీ నిబంధనలలో ఒకటి, రెండు మినహా అన్ని పాత నిబంధనలే ఉన్నాయి. ఈ మాత్రందానికి ఇంత కాలయాపన చేయాల్సిన అవసరం లేదని యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వ్యాఖ్యానించారు.

ఎంఇఓల బదిలీలు కూడా నిర్వహించాలని, కౌన్సిలింగ్ పరిశీలనకు జిల్లా సంఘ ప్రధాన బాధ్యులను అనుమతించాలని యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.నారాయణ, ఐ.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

**(ఎన్. నారాయణ)**
అధ్యక్షులు

**(ఐ. వెంకటేశ్వరరావు)**
ప్రధానకార్యదర్శి